క్లుప్తంగా

ధర్మ సంరక్షణకు కృషి



మాట్లాడుతున్న సత్యం తదితరులు

చిన్నకోడూరు(సిద్దిపేట): సనాతనధర్మ రక్షణకు ప్రతిఒక్కరు పాటుపడాలని హిందూవాహిని జిల్లా అధ్యక్షుడు సత్యం పిలుపునిచ్చారు. మండల పరిధిలోని దాసరివాడలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు భక్తి భావం కలిగి ఉండాలన్నారు. స్త్రీలు, గోవుల రక్షణకు హిందూవాహిని పనిచేస్తుందని చెప్పారు. అనంతరం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. సమావేశంలో నాయకులు మహేందర్ రెడ్డి, పరశురాములు, సాయికృష్ణ, మహేశ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ఆ ఘనత రేవంత్‌రెడ్డిదే..

దుబ్బాక: దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో ఏకకాలంలో రు.లక్ష రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని మళ్లీ రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాకనే రూ.2లక్షల రుణమాఫీ అయిందని నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం దుబ్బాకలో రైతుల రుణమాఫీ సందర్భంగా సంబురాలు నిర్వహించారు. అంతకు ముందు కాంగ్రెస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రైతు వేదికలో జరిగిన రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

సీఎం దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మను ఊరేగిస్తున్న నేతలు

మిరుదొడ్డి(దుబ్బాక): అర్హులైన రైతులకు పూర్తి స్థాయిలో రూ.2లక్షల పంట రుణమాఫీ చేయకుండా మోసం చేస్తున్నారని ఆరోపిస్తూ అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని ఖాజీపూర్‌లో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు రైతులతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. ప్రధాన కూడలిలో దహనంచేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దగా చేసిందని మండిపడ్డారు. రైతులకు సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంలో పూర్తిగా విఫలమయ్యాడని అసహనం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ పేరుతో కొందరికే రుణమాఫీ చేసి చేతులు దులుపుకుందన్నారు. అర్హులైన రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పరశురాములు, చిరంజీవి, రాజు, నర్సయ్య, నిజాం తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అథ్లెటిక్స్‌లో ప్రతిభ



కల్పన, సాగర్‌తో స్వామి

సిద్దిపేటజోన్: మెదక్ జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్రస్థాయి సీనియర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో సిద్దిపేట రెండు పతకాలు సాధించింది. రాఘవపూర్‌కు చెందిన సాగర్ పురుషుల లాంగ్‌జంప్ పోటీలో కాంస్య పతకం, మిట్టపల్లి గురుకుల పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు కల్పన మహిళల లాంగ్‌జంప్‌లో కాంస్య పతకాన్ని సాధించారు. ఈ సందర్భంగా వారిని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పరమేశ్వర్, ప్రధాన కార్యదర్శి వెంకట్‌స్వామి, జిల్లా క్రీడా సమాఖ్య కన్వీనర్ సాయిరామ్, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి రామేశ్వర్‌రెడ్డి, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసులు, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు అశోక్ అభినందించారు.

ఘనంగా బోనాలు



చాట్లపల్లిలో బోనాల సందడి

జగదేవ్‌పూర్(గజ్వేల్): శ్రావణమాసం సందర్భంగా మండలంలోని చాట్లపల్లి గ్రామంలో ఆదివారం కురుమ సంఘం ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు బోనాలను సమర్పించారు. ఉదయం బోనాలను తయారుచేసి డప్పు చప్పుళ్ల, పోతరాజుల నృత్యాల నడుమ భక్తులు ఊరేగింపుగా వెళ్లి గ్రామ దేవతలకు బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

పోరాట ధీరుడు సర్వాయి పాపన్న



హుస్నాబాద్‌రూరల్: పొట్లపల్లిలో నివాళులు అర్పిస్తున్న గీత కార్మికులు



దుబ్బాకటౌన్: గౌడ సంఘం ఆధ్వర్యంలో...



మద్దూరు(హుస్నాబాద్): నర్సపల్లిలో గౌడ్ కులస్తుల నివాళులు

జిల్లాలోని అన్ని మండలాల్లోను సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివిధ పార్టీలు, గౌడ సంఘాల నాయకులు పాల్గొని పాపన్న విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన ఆశయాలను కొనసాగించాలని యువతకు పిలుపునిచ్చారు.



హుస్నాబాద్: నివాళులు అర్పిస్తున్న జేఏసీ, కాంగ్రెస్ నాయకులు



సిద్దిపేటజోన్: పూలమాలలు వేస్తున్న కాంగ్రెస్ నాయకులు



సిద్దిపేటకమాన్: మాట్లాడుతున్న ధర్మ సమాజ్ పార్టీ నేత



కొమురవెల్లి(సిద్దిపేట): పాపన్న విగ్రహానికి పూలమాలలు వేస్తున్న గౌడ సంఘం నేతలు

పాపన్న పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శం



మిరుదొడ్డి(దుబ్బాక): పాపన్న జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి, వెంకటయ్య తదితరులు

● ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

మిరుదొడ్డి(దుబ్బాక): సర్దార్ సర్వాయి పాపన్న పోరాటస్ఫూర్తిని ప్రతిఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. అక్బర్‌పేట-భూంపల్లి మండల కేంద్రంలో ఆదివారం జరిగిన సర్వాయి పాపన్న జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. పాపన్న విగ్రహానికి పూలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దొరల అరాచకాలను, మొఘలుల దౌర్జన్యాలను ఎదురించిన పాపన్న ఉద్యమాలు చరిత్ర పుటల్లో నిలిచిపోయాయన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, బీఆర్ఎస్ నాయకులు కత్తి కార్తీక, జీడిపల్లి రవి, పంజాల శ్రీనివాస్ గౌడ్, రవీందర్, బాలాగౌడ్, సురేశ్‌గౌడ్, శ్రీనివాస్, యాదగిరి గౌడ్, పరశురాములు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల పరిధిలో వివిధ గౌడసంఘాల ఆధ్వర్యంలో పాపన్న జయంతి వేడులను ఘనంగా నిర్వహించారు. సర్వాయి పాపన్న చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు తుమ్మల బాల్‌రాజు, మాజీ ఏఎంసీ చైర్మన్ నేరండ్ల భూమాగౌడ్, నాయకులు చెన్నై భూపాల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అనేక రుగ్మతలకు విద్య అవసరం

● ఎమ్మెల్యే హరీశ్‌రావు



విద్యార్థులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే హరీశ్‌రావు

సిద్దిపేటజోన్: నేటి అనేక రుగ్మతలకు విద్య చాలా అవసరమని ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నవజీవన్ ఉద్యోగుల సంక్షేమ సంస్థ ఆధ్వర్యంలో పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను సన్మానించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను సన్మానించడం అభినందనీయమని ప్రశంసించారు. తన నెల వేతనం నుంచి లక్ష రూపాయలు నవజీవన్ సంస్థకు ఇస్తున్నట్టు ప్రకటించారు. పది ఫలితాల్లో పదికిపది సాధించిన విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్నట్టు చెప్పారు. అనంతరం సిద్దిపేట బీఆర్ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఆయనకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. రాఖీపౌర్ణమి సందర్భంగా సహజ సిద్ధమైన రాఖీలు కట్టడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీనివాస్, రాజనర్స్, రవీందర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, సాయిరామ్, భూపేశ్, నర్సవ్వ తదితరులు పాల్గొన్నారు.

సవాలుకు కట్టుబడి రాజీనామా చేయండి



ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): మాట్లాడుతున్న హరికృష్ణ

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సవాలుకు కట్టుబడి రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సిద్దిపేటలో అల్లర్లు చేయడం ద్వారా రాజీనామా అంశాన్ని పక్కదారి పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన మాటకు కట్టుబడి రుణమాఫీ సీఎం రేవంత్‌రెడ్డి చేశారని చెప్పారు. 20న పట్టణంలో జరిగే కాంగ్రెస్ కార్యకర్తలసభకు మైనంపల్లి హనుమంతరావు హాజరవుతారని వెల్లడించారు. కార్యక్రమంలో అత్తు ఇమామ్, బుచ్చిరెడ్డి, రియాజొద్దీన్, మిద్దె రవి, వహాబ్, గోపికృష్ణ, అజ్మత్, రాశాద్ పాల్గొన్నారు.

రుణమాఫీపై రాజకీయాలు తగదు

బెజ్జంకి(సిద్దిపేట): రాష్ట్ర ప్రభుత్వం రైతులకిచ్చిన హామీ మేరకు చేసిని రుణమాఫీపై రాజకీయం చేయడం బీఆర్ఎస్ నాయకులకు తగదని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, పార్టీ మండల అధ్యక్షుడు రత్నాకరరెడ్డి అన్నారు. బెజ్జంకిలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో పదేళ్లయినా రుణమాఫీ చేయలేకపోయారని విమర్శించారు.

ముక్తకంఠంతో ఖండిద్దాం..



మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన

కోల్‌కతా మెడికల్ కళాశాలలో వైద్యురాలిపై జరిగిన అత్యాచారం, హత్యను ముక్తకంఠంతో ఖండించాలని మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పిలుపునిచ్చారు. ఆదివారం రాత్రి అసోసియేషన్ ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన నిర్వహించారు. స్థానిక శివాజీ చౌక్ నుంచి కాంచిట్ చౌరస్తా, మోడ్రన్ బస్టాండ్, గాంధీచౌక్ మీదుగా వెంకటేశ్వర దేవాలయం వరకు ర్యాలీ సాగింది. సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకురావాలని డిమాండ్ చేశారు. వాకర్స్ అసోసియేషన్ ర్యాలీకి వాసవి వనిత క్లబ్ మహిళలు మద్దతు పలికారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు సంతోష్, శివకుమార్, కిరణ్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు. - సిద్దిపేటజోన్

కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూములు

గజ్వేల్‌రూరల్: నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ, శిఖం భూములను కాపాడాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని మర్కుక్, ములుగుతో పాటు గజ్వేల్ మండలం హైదరాబాద్‌కు సమీపంలో ఉండడం, ఓఆర్ఆర్, ట్రిపుల్ ఈ ప్రాంతం గుండా వెళ్తుండడంతో కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ, గ్రామకంఠం, శిఖం భూములు కబ్జాకు గురవుతున్నాయని వాపోయారు. నియోజకవర్గ వ్యాప్తంగా శిఖం బఫర్ జోనల్‌లో అక్రమంగా రియల్ ఎస్టేట్ వెంచర్లు వెలిశాయని, హైడ్రా తరహాలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటుచేసి కాపాడాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

ఫుట్‌బాల్ టోర్నీ విజేత మైనార్టీ స్కూల్



బహుమతులు అందజేస్తున్న తమంగ్

సిద్దిపేటజోన్: స్థానిక ఫుట్‌బాల్ మైదానంలో జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పాఠశాలల స్థాయి పోటీల్లో మైనార్టీ గురుకుల పాఠశాల విజేతగా నిలిచింది. పట్టణానికి చెందిన వివిధ పది పాఠశాలల క్రీడాకారులు పాల్గొన్నారు. ఫైనల్ మ్యాచ్‌లో మైనార్టీ పాఠశాల, అంబిటస్‌పై విజయం సాధించింది. ఈ సందర్భంగా సీనియర్ ఫుట్‌బాల్ ప్లేయర్ తమంగ్ విజేతలకు ఆదివారం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కోచ్ అక్బర్, అసోసియేషన్ ప్రతినిధులు సాజిద్, మైనార్టీ పాఠశాల ప్రిన్సిపాల్ నాగభూషణం పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

గజ్వేల్‌రూరల్: ఓ పేద కుటుంబానికి తన పుట్టినరోజు సందర్భంగా ఓ యువతి ఆర్థిక సాయం అందించి చేయూత నిచ్చింది. మున్సిపాలిటీ పరిధిలోని ఆర్అండ్ఆర్ కాలనీ(ఎర్రవల్లి)కి చెందిన గుండ్ల శ్రీశైలంరెడ్డి-నవనీత దంపతుల కూతురు రూపికరెడ్డి తన పుట్టినరోజు సందర్భంగా ముట్రాజ్‌పల్లిలోని నిరుపేద కుటుంబానికి చెందిన బోండ్ల రమేశ్‌కు శ్రీరామలింగేశ్వర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రూ.10వేలు సాయం అందించి మనోధైర్యం కల్పించారు. ఏగొండ, సింగారం కృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై పునరాలోచించాలి

● భారత్ బంద్‌ను విజయవంతం చేయండి



నిరసన తెలుపుతున్న నాయకులు

దుబ్బాకటౌన్/కొమురవెల్లి(సిద్దిపేట): ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు పునరాలోచన చేయాలని, లేని పక్షంలో ఉద్యమాలు తప్పవని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకపోరాట సమితి జిల్లా కన్వీనర్ ర్యాకం శ్రీరాములు హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆదివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అన్నదమ్ముల్లా కలిసి ఉన్న మాలలు, మాదిగలను బీజేపీ విడదీయాలనుకోవడం దారుణమన్నారు. ఎస్సీ వర్గీకరణతో తీవ్ర అన్యాయం జరుగుతుందని తక్షణమే వర్గీకరణను నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. వర్గీకరణను నిరసిస్తూ 21న భారత్‌బంద్‌కు పిలుపునిచ్చామని, ప్రజలందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కాల్వ లింగం, కాల్వ నరేశ్, ఆస స్వామి తదితరులున్నారు. కొమురవెల్లి మండల కేంద్రంలో మలమహానాడు ఆధ్వర్యంలో బంద్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. మండల అధ్యక్షులు తలారి కిషన్ మాట్లాడుతూ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సిద్దప్ప, తుక్కోజు సతీశ్‌కుమార్, కొండల్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

అ'పూర్వ'సమ్మేళనం

అక్కన్నపేట(హుస్నాబాద్): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-03 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు పాఠశాల ఆవరణలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 11 సంవత్సరాల తర్వాత కలుసుకొని వారంతా విందు, వినోదాలతో సాయంత్రం వరకు సందడి చేశారు. ఆ నాటి ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు భూక్య కృష్ణనాయక్, వీరన్న నాయక్, రవి తదితరులు పాల్గొన్నారు.



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు

సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె

● ఎంప్లాయిస్ యూనియన్ నేత మహిపాల్



మహిపాల్

మిరుదొడ్డి(దుబ్బాక): ఆరోగ్యశ్రీ సిబ్బంది, ఆరోగ్య మిత్రల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెకు దిగుతామని జిల్లా ఆరోగ్యశ్రీ ఎంప్లాయిస్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ తలారి మహిపాల్ హెచ్చరించారు. ఆదివారం మిరుదొడ్డిలో ఆయన మాట్లాడుతూ ఆరోగ్యమిత్రల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ ఇదివరకే సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్కకు వినతి పత్రాలను అందించామన్నారు. అయినా ఎలాంటి స్పందన రాకపోవడంతో హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ కార్యాలయంలో సమ్మె నోటీసు ఇచ్చామని చెప్పారు. ఆరోగ్యశ్రీ సిబ్బంది వేతనాల పెంపుతోపాటు, ఆరోగ్య మిత్రలకు డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ క్యాడర్‌ను కల్పించాలని, జీతభత్యాలు ఔట్ సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా కాకుండా నేరుగా ట్రస్ట్‌ద్వారా చెల్లించాలని డిమాండ్ చేశారు. షఫ్లింగ్ విధానాన్ని రద్దుచేసి పీఆర్‌సీలో కనీస వేతనం రూ.35వేలతోపాటు, టీఏ, డీఏలు కల్పించాలని కోరారు. ఆరోగ్యశ్రీలో ఖాళీ పోస్టులను భర్తీచేసి సీనియార్టీ ప్రకారం ప్రమోషన్స్ ఇవ్వాలని, సమస్యల పరిష్కారం కోసం 20 తర్వాత సమ్మెలోకి వెళ్తామని, ఈలోగా అధికారులు ప్రభుత్వంతో చర్చలు జరపాలని కోరారు.

సంక్షిప్త వార్తలు

◆ **ఎమ్మెల్యే పరామర్శ**

చేర్యాల(సిద్దిపేట): మండల పరిధిలోని ఆకునూరుకు చెందిన రిటైర్డ్ ఎంఈఓ తుంగ రామస్వామి శనివారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదివారం ఆ గ్రామానికి వచ్చి రామస్వామి మృతదేహంపై పూలమాలవేసి నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

◆ **మున్నూరు కాపు అధ్యక్షుడిగా శ్రీధర్**

చేర్యాల(సిద్దిపేట): చేర్యాల మున్నూరుకాపు సంఘ అధ్యక్షుడిగా మాజీ ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్ ఎన్నికైనట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు. ఆదివారం స్థానిక సంఘం కార్యాలయంలో జరిగిన ఎన్నికలో అధ్యక్షుడిగా మేడిశెట్టి శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా వెలుగల దుర్గయ్య ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా వెలుగల రాజు, సహాయ కార్యదర్శిగా దాసరి నర్సింహులు, కోశాధికారిగా దాసరి సమ్మయ్య ఎన్నికయ్యారు.

◆ **మహిళలకు రక్షణ కరువైంది:ఎస్ఎఫ్ఐ**

సిద్దిపేటకమాన్: దేశంలో మహిళలకు రక్షణ కరువైందని, మహిళలకు రక్షణ కల్పించే చట్టాలను అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. కోల్‌కతాలో వైద్య విద్యార్థినిపై జరిగిన అత్యాచార, హత్య ఘటనను నిరసిస్తూ సిద్దిపేట అంబేడ్కర్ సర్కిల్‌లో ఎస్ఎఫ్ఐ నాయకులు కళ్లకు గంతలు కట్టుకుని ఆదివారం నిరసన తెలిపారు.

◆ **పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేత**

సిద్దిపేటకమాన్: పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను నూతన టెక్నాలజీ సాయంతో పోలీసులు గుర్తించి బాధితుడికి అందజేశారు. చిన్నకోడూరు గ్రామానికి చెందిన నర్సయ్య కొన్ని రోజుల క్రితం తన సెల్‌ఫోన్‌ను పోగొట్టుకోవడంతో వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు సీఈఐఆర్ యాప్ సాయంతో ఆ సెల్‌ఫోన్‌ను గుర్తించి బాధితుడికి ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ముత్యం, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

◆ **డ్రగ్స్ ఉచ్చులో పడొద్దు**

కోహెడరూరల్(హుస్నాబాద్): మండలంలోని ఆరెపల్లె పరిధిలోని చంద్రనాయక్ తండాలో ఆదివారం యాంటిడ్రగ్ అవేర్నస్ కోసం 2కే రన్ నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఐ తిరుపతి మాట్లాడుతూ యువత ఇటీవల డ్రగ్ మహమ్మారి ఉచ్చులో పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారులు ఎల్.శ్రీనివాస్, నరేశ్, శ్రీహరి, వంశీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

◆ **ప్రశాంతంగా పద్మశాలి అధ్యక్ష ఎన్నికలు**

గజ్వేల్‌రూరల్/హుస్నాబాద్:పట్టణంలోని పద్మశాలి కల్యాణ మండపంలో నిర్వహించిన రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఆదివారం జరిగిన ఈ ఎన్నికల ప్రక్రియలో 8మండలాలకు చెందిన పద్మశాలి ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నట్లు సంఘం అధ్యక్షుడు రాజారం పేర్కొన్నారు. మొత్తం 682 మంది ఓటర్లు ఉండగా 410 ఓట్లు పోలైనట్లు తెలిపారు. కార్యక్రమంలో భాస్కర్, శ్రీనివాస్, దుర్గాప్రసాద్, రాజేశం, గుండు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే హుస్నాబాద్‌లోను ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని రాజయ్య, సత్యనారాయణ తెలిపారు.

◆ **శ్రీరేణుకా ఎల్లమ్మకు పూజలు**

తొగుట(దుబ్బాక): మండల పరిధిలోని పెద్ద మాసాన్‌పల్లి శ్రీరేణుకా ఎల్లమ్మ దేవాలయంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరుణుడు కరుణించి వానలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి, రాంరెడ్డి, రాజిరెడ్డి, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

◆ **వధువుకు పుస్తెమట్టెలు అందజేత**

తొగుట(దుబ్బాక): మండల పరిధిలోని పెద్ద మాసాన్‌పల్లికి చెందిన వధువు నాగలక్ష్మికి అదే గ్రామానికి చెందిన పన్యాల ప్రవీణ్‌రెడ్డి పుస్తెమట్టెలను అందజేశారు. గ్రామానికి చెందిన కరందుల యశోధ, యాదగిరిది పేద కుటుంబం. పరిస్థితిని గుర్తించిన ఆయన సాయం అందజేశారు. కార్యక్రమంలో మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్, దేవేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

◆ **పూర్వవిద్యార్థుల సహాయం**

మద్దూరు(హుస్నాబాద్): దూళ్మిట్ట మండలంలోని భైరాన్‌పల్లికి చెందిన బుర మంజుల కూతురు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో విషయం తెలుసుకున్న మంజుల పూర్వవిద్యార్థులు వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.40వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.

◆ **చెక్కులు అందజేత**

మిరుదొడ్డి(దుబ్బాక): అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని మోతె గ్రామానికి చెందిన చాకలి బాలవ్వ, సిద్రమైన నర్సింహులుకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మాజీ సర్పంచ్ కాలేరు శ్రీనివాస్ ఆదివారం అంజేశారు. కార్యక్రమంలో రాజేశ్వర్, జెన్నారెడ్డి, రంజిత్, రవి, ఎల్లయ్య, రామస్వామి, ఎల్లారెడ్డి, బాలాగౌడ్, బాల్‌లింగం తదితరులు పాల్గొన్నారు.